## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన

# 99 రోజుల "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"







**మెట్‌పల్లి, ఏప్రిల్ 17**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మున్సిపల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు 1వ వార్డు మరియు 13వ వార్డు బాలకిషన్ నగర్ లో పర్యటించి పారిశుధ్య పనులను చైర్మన్ మైలారపు లింబాద్రి పర్యవేక్షించినారు.

వారుమాట్లాడుతూ ఒకటో వార్డులో రోడ్డుపై ఉన్న కల్వర్టు పగిలిపోయి ఇనుప చువ్వలు బయటకు వచ్చి ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతున్నందున అట్టి ఇనుప చువ్వలను తీయించి అక్కడ ట్రాక్టర్ ద్వారా మొరం పోయించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడడం జరిగిందని తెలిపినారు. మరియు 1వ వార్డులో మురికి నీరు వెళ్లకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఇట్టి విషయం గమనించి కచ్చా మురికి కాలువ జె.సి.బి సహాయంతో తీయించడం జరిగినదని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు చెత్తను రోడ్లపై గాని మురికి కాలువలో గాని వేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని మెట్ పల్లి పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నామని తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ మైలారపు లింబాద్రి వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్ గుడికందుల అజయ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ముజీబ్, పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ వెబ్సైట్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభం



**కోరుట్ల టౌన్ ఏప్రిల్ 17**


కోరుట్ల పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలకు విద్యార్థులకు శుభవార్త కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ వెబ్సైట్ ద్వారా అడ్మిషన్లు ప్రారంభ మైనవి కాబట్టి అర్హులైన ఆసక్తిగల విద్యార్థులు ఇట్టి వెబ్సైట్ ద్వారా అడ్మిషన్లు తీసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సందీప్ గారు విద్యార్థులను కోరారు ఆయన గారు మాట్లాడుతూ విశాలమైన 26 ఎకరాల ప్రాంగణంలో కోరుట్ల డిగ్రీ కళాశాల 1981లో ఏర్పాటు చేయడం జరిగింది ఈ కళాశాలలో విశాలమైన గదులు మరియు ఆధునికరించిన సైన్స్ ల్యాబ్ కంప్యూటర్ ల్యాబ్ అందుబాటులో కలవు క్లాసులలో డిజిటల్ క్లాసులు మరి పర్చువల్ క్లాసులు అందుబాటులో కలవు విద్య బోధనలో అపార అనుభవం కల ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లచే బోధన మరియు ఆధికరించిన జిమ్ ఇండోర్ స్టేడియం విశాలమైన క్రీడా ప్రాంగణం కలవు అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు అందుబాటులో కలవు హాస్టల్లో ప్రభుత్వ మెనూ ప్రకారం భోజన సౌకర్యం కల్పించడమైనది అలాగే వివిధ కోర్సుల్లో విద్యార్థులు తమకు కావలసిన కోర్సులను ఎన్నుకొని అధిక సంఖ్యలో విద్యార్థులు డిగ్రీ కళాశాలలో దోస్త్ యాప్ ద్వారా ప్రవేశాలు పొంది కోరుట్ల డిగ్రీ కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అందించగలరని కళాశాల ప్రిన్సిపల్ నడికట్ల సందీప్ కోరారు.

## కొండగట్టు ఆలయ అభివృద్ధిపై హుండీలో వినూత్న నిరసన

**మల్యాల ఏప్రిల్ 17**

తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా ఎంతో విశిష్ఠత ఉన్న మన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఉన్న మహత్యం ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కొండగట్టు ఆలయానికి భక్తులు పోటెత్తుతుంటారు. ఆంజనేయ స్వామి దీక్షలు చేపడుతుంటారు భక్తులు. అలాంటి కొండగట్టు ఆలయం నిర్వహణ ఆయలంలో వసతులపై ఇప్పుడు హనుమాన్ భక్తులు ఆగ్రహం అవుతున్నారు. కొండగట్టు ఆలయానికి వస్తే కనీసం వసతులు ఉండటం లేదని.. అలాంటప్పుడు హుండీలో ఎందుకు డబ్బులు వేయాలంటూ వీర హనుమాన్ భక్తులు ప్రశ్నిస్తున్నారు. అంతే కాకుండా హుండీలో లేఖలు రాసి వేస్తున్నారు హనుమాన్ భక్తులు.కొండగట్టు ఆలయంలో సౌకర్యాలు కల్పించేంత వరకు హుండీలో డబ్బులు వేయమని లెటర్లు రాసి.. పదుల సంఖ్యలో హుండీలో వేశారు. 2026, ఏప్రిల్ 2వ తేదీ జరిగిన హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు జరిగాయి. ఉత్సవాలు 16 రోజులకు సంబంధించిన.. ఆలయంలో ఏర్పాటు చేసిన 14 హుండీలను ఆలయ ఈవో అంజనా రెడ్డి ఆధ్వర్యంలో లెక్కింపు చేపట్టారు. హుండీల లెక్కింపులో భాగంగా పదుల సంఖ్యలో లెటర్లు బయటపడ్డాయి. కొండగట్టులో భక్తులకు తీవ్రమైన అసౌకర్యాలు ఉన్నాయి.. కోనేరులో నీరు శుభ్రంగా ఉండటం లేదు.. మరుగుదొడ్ల (టాయిలెట్స్) కంపు కొడుతున్నాయి. టాయిలెట్స్ శుభ్రంగా లేవు. కనీసం





మంచి నీళ్లు కూడా ఆలయం పరిసరాల్లో ఏర్పాటు చేయటం లేదు. ఆలయం పరిసరాలు శుభ్రంగా ఉండటం లేదు. కనీస సౌకర్యాలు లేవు. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చిన హనుమాన్ భక్తులు.. వారు ఎదుర్కొన్న బాధలు, సమస్యలను కాగితం రాసి.. హుండీలో వేశారు.కొండగట్టు ఆలయంలో సౌకర్యాలు కల్పించే వరకు హుండీలో డబ్బులు వేయొద్దని పిలుపునిచ్చారు ఈ వీర హనుమాన్ భక్తులు. మేం ఆలయానికి వచ్చినా హుండీలో డబ్బులు వేయం అని.. మిగతా హనుమాన్ భక్తులు కూడా ఇదే విధంగా హుండీలో డబ్బులు వేయొద్దని.. సౌకర్యాలు కల్పించే వరకు ఈ నిరసన వ్యక్తం చేయాలంటూ పిలుపునిచ్చారు ఆ భక్తులు. కొండగట్టుకు సమర్పించే కానుకలతో.. మా గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల అభివృద్ధికి ఖర్చు చేస్తామని అంటూ స్పష్టం చేశారు.కొండగట్టు ఆలయం అభివృద్ధికి ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాస్టర్ ప్లాన్ ఇవ్వాలని కోరారు. టీటీడీ నిధులతో అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత సైతం అధికారుల్లో కనీసం మార్పు లేదని ఈ భక్తులు భావించినట్లు ఉంది. కొండగట్టు ఆలయంలో హుండీలో లెక్కింపు సందర్భంగా బయటపడిన ఈ లేఖలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించిన.. కనీస సౌకర్యాలు, పరిశుభ్రత విషయంలో చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి.

## బాలల హక్కుల అవగాహన కార్యక్రమం

**మల్యాల ఏప్రిల్ 17**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జగిత్యాల ఆధ్వర్యంలో మల్యాల మండలం తాటిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణ లో బాలల హక్కుల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు గ్రామ బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం జిల్లా బాలల పరిరక్షణ విభాగశీ నుండి సోషల్ వర్కర్ గంగాధర్ బాల్య వివాహ చట్టం- 2006, పోక్సో చట్టం -2012,మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది.బాల్య వివాహాల నిరోధక చట్టం- 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి,21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తెలుపుతూ, బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే చైల్డ్ హెల్ప్ లైన్1098, పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాలలు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఇటువంటి ఆకర్షణలకు లోను కాకుండా క్రమశిక్షణతో కూడిన జీవన విధానాన్ని అలవర్చుకొని వారు కలలు కంటున్న



ఆశయ సాధనకై ప్రయత్నించాలని వివరించారు బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, అంగన్వాడి టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే సంజయ్



**మెట్ పల్లి, ఏప్రిల్ 17**

జగిత్యాల జిల్లామెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఇటీవలఎన్నికైన ఏలేటి రాంరెడ్డి మరియు కార్యవర్గ సభ్యుల్ని శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజంలో అత్యంత గౌరవం అందుకునే బార్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం కార్యవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్ మరియు బార్ అసోసియేషన్ అభివృద్ధి కోసం ఏవైనా వినతి పత్రాలు ఇస్తే తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కార్యవర్గ సభ్యులు కాజీపేట స్రవంతి, ఆకుల మానస, మాలేపు సంధ్యారాణి, బిగుల్లా శంకర్, మగ్గిడి నర్సయ్య, నీరటి రమణ, తలారి రాజశేఖర్, ద్యావని సత్యనారాయణ, నత్తి రాజశేఖర్ ఉన్నారు.

## కొండగట్టు ఆలయ 17 రోజుల హుండీ ఆదాయం రూ.75 లక్షలు



**మల్యాల,ఏప్రిల్ 17**

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయం 17 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు చేయగా రూ.75,2 126 రూపాయిలు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఈఓ ఎస్ అంజనారెడ్డి ,ఏ ఈ ఓ హరిహార్నాథ్, స్థానాచారి కపిందర్ చారి,ప్రధాన అర్చకులు రామకృష్ణ,పర్యవేక్షకులు సునీల్ ,ఏసీ కార్యాలయం ఇన్స్పెక్టర్ రాజమౌళి ,ఏ ఎస్సై శ్రీనివాస్ లతో పాటుగా లలిత సేవట్రస్టు సేవ సమితి వారు పాల్గొన్నారు.

## జోనల్ విన్నర్‌గా లీడ్ శిక్ష అవార్డు పొందిన కోరుట్ల పబ్లిక్ స్కూల్




**కోరుట్ల టౌన్, ఏప్రిల్ 17**

లీడ్ సంస్థ ఆధ్వర్యంలో లీడ్ శిక్షణ అవార్డు కార్యక్రమం హైదరాబాద్ లో నో హోటల్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దాదాపు 3,000 వేల లీడ్ స్కూల్లో కొట్లా పబ్లిక్ స్కూల్ కెపిఎస్ పాఠశాల బెస్ట్ లీడర్ ఇంప్లిమెంటేషన్ స్కూల్ గా సౌత్ జోన్ విన్నర్గా లీడ్ శిక్షణ అవార్డు అందుకోవడం గర్వంగా ఉందని కెపిఎస్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ తెలియజేశారు ఈ ప్రతిష్టాత్మక అవార్డును లీడ్ సీఈవో సుమిత్ మోహత లీడ్ జోనల్ హెడ్ శ్రీకాంత్ ఏ ఈ ఎం ఐశ్వర్య చేతుల మీదుగా స్వీకరించడం మా పాఠశాలకు గొప్ప గౌరవంలో భావిస్తున్నామని తెలియజేశారు ఈ విజయానికి ప్రధాన కారణం కేపీఎస్ బోధన సిబ్బంది చేసిన కృషి అంకితభావం లీడ్ పద్ధతులను సమర్థంగా అమలు చేయడమే దీని ఫలితంగా విద్యార్థుల అభ్యాస నైపుణ్యాలు, విద్యా ప్రగతి ఉత్పాదక లెర్నింగ్ అవుట్ కాన్స్ గణనీయంగా మెరుగుపడ్డాయి ఈ సందర్భంగా పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు వారి కృషి టీమ్ వర్క్ మరియు విద్యార్థుల భవిష్యత్తు కోసం చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవి ఈ అవార్డు కెపిఎస్ విద్యాప్రస్థానంలో ఒక ముఖ్యమైన మల్లు రాయిగా నిలిచి భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు చేరుకునేందుకు ప్రేరణగా నిలుస్తుంది

## రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటినజాన్ కి సన్మానం

**కథలాపూర్, ఏప్రిల్ 17**



కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన మన స్కూల్ కరస్పాండెంట్ మిట్టపల్లి కిషన్- దివ్య దంపతుల ద్వితీయ పుత్రుడు ఎం ఏ జాన్ నర్సింగ్ ఆఫీసర్ ఫలితాల్లో తన సత్తాను చాటాడు బిసి-సి కేటగిరిలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ అలాగే జనరల్ కేటగిరిలో రాష్ట్రస్థాయిలో 239వ ర్యాంక్ సాధించాడు, జాన్ ప్రస్తుతం కథలాపూర్ మండలం తక్కలపల్లి లో ఎం ఎల్ హెచ్ పి గా విధులు నిర్వహిస్తున్నాడు అతను రాష్ట్రస్థాయిలో ఇంతటి ప్రతిభను చాటడంతో గల్లీ బాయ్స్ ఆధ్వర్యంలో శాలువా సత్కారం చేసి అతని ఘనంగా సన్మానించారు,

